జాతీయ దినపత్రిక

Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :205 పేజీలు 8 వెల : 5 ఆదివారం 06 ఏప్రిల్ 2025



జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....


మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## ఈఏపీసెట్‌కు భారీగా తగ్గిన దరఖాస్తులు

**హైదరాబాద్:**రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఈఏపీసెట్ 2025కు ఆన్‌లైన్ దరఖాస్తులు కొనసాగుతున్నాయి. ఇంజినీరింగ్‌తోపాటు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాలకు ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు తుది గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. దీంతో ఏప్రిల్ 4వ తేదీ నాటికి ఇంజినీరింగ్ స్ట్రీమ్‌కు 2,10,567 దరఖాస్తులు, అగ్రికల్చర్- ఫార్మసీ స్ట్రీమ్‌కు 81,172 దరఖాస్తులు అందాయి. రెండింటికీ కలిపి 226 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 2,91,965 దరఖాస్తులు ఈఏపీసెట్‌కు అందాయని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ కుమార్ రెడ్డి తెలిపారు. ఇక రూ.250 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 9 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆ తరువాత రూ.5 వేలతో ఏప్రిల్ 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వినర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాగా గత ఏడాది ఇంజినీరింగ్‌కు 2,54,750 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,40,617 మంది పరీక్ష రాశారు. అయితే గత ఏడాది తెలుగు రాష్ట్రాల రెండింటి విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఈసారి ఏపీ విద్యార్థులకు అవకాశం లేనందున దరఖాస్తులు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక గత ఏడాది అగ్రికల్చర్- ఫార్మసీకి 1,00,432 వరకు దరఖాస్తులు వచ్చాయి. ఈ రెండు విభాగాలకు కలిపి ఆలస్య రుసుంతో వచ్చే దరఖాస్తులు మరో 10 వేలకు మించవని అధికారులు భావిస్తున్నారు. పరీక్షల విషయానికొస్తే.. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులకు తప్పనిసరిగా 2025 డిసెంబరు 31 నాటికి 16 సంవత్సరాల వయసు నిండి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి అంటూ ఏమీ లేదు. ఇక బీటెక్ డెయిరీ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీతోపాటు బీఎస్సీ అగ్రికల్చర్, వెటర్నరీ సైన్స్, హార్టికల్చర్ కోర్సులకు 2025 డిసెంబరు 31 నాటికి 17 ఏళ్లు నిండి ఉండాలి. ఈ కోర్సుల్లో చేరేందుకు ఎస్సీ, ఎస్టీలకు 25, ఇతరులకు 22 సంవత్సరాలు గరిష్ఠ వయోపరిమితిగా నిర్ణయించారు.




**టీడీపీ, జనసేన కార్యకర్తల పోటాపోటీ నినాదాలు ఒకనొక సమయంలో నాగబాబును అడ్డగించిన టీడీపీ కార్యకర్తలు**

# పిఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

అమరావతి:పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను

ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా

ఇటీవల జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. మరీ దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.



**రాష్ట్రాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం**

**విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు**

**ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి**

**సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు.**

# మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

**అమరావతి:** మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు.ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తి పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు.

# వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనే 'జమిలి'?..



**2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలతో ఈ భారీ వ్యయం ఆదా అవుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.**

జమిలి ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓ ప్రచారాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల సమయంలో వీటిని అమలు చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలతో ఈ భారీ వ్యయం ఆదా అవుతుందన్నారు.

**2034 తర్వాతే..**

"పార్లమెంటు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. దేశ జీడీపీలో 1.5శాతం పెరుగుదల కనిపిస్తుంది. విలువ పరంగా చూస్తే.. ఆర్థిక వ్యవస్థకు రూ.4.5లక్షల కోట్లు చేకూరుతాయి. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇదో ఉదాహరణ" అని కేంద్ర మంత్రి చెప్పారు. కొన్ని పార్టీలు దీనిపై అసత్య ప్రచారాలు చేస్తూ.. గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. 2034 తర్వాతే ఇవి అమలు అవుతాయని, ఇప్పుడు వాటికి పునాది మాత్రమే పడిందన్నారు.

**ట్రంప్ నుంచి నేర్చుకోవాలి - అఖిలేశ్ యాదవ్**

**ఎప్పటి నుంచో...**

"ఈ విధానంపై గతంలో అనేకసార్లు చర్చలు జరిగాయి. కేవలం నరేంద్ర మోదీ మాత్రమే దీన్ని తీసుకురాలేదు. 1960 నుంచి ఇది ఉనికిలో ఉంది. దీన్ని గుడ్డిగా వ్యతిరేకించే బదులు.. దాని ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని మద్దతిస్తే దేశం మరింత పురోగతి సాధిస్తుంది" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. డీఎంకే దివంగత నేత కరుణానిధి కూడా దీనికి మద్దతిచ్చారని.. కానీ, ఆయన కుమారుడు, ప్రస్తుత సీఎం (ఎంకే స్టాలిన్) మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఇది ఏ ఒక్కరి ప్రాధాన్య ప్రాజెక్టు కాదని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిందని స్పష్టం చేశారు.

# తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

రాయ్‌పూర్: 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు.

గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

# మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

హైదరాబాద్: దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మిడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూడీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణ మన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తనుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం

వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు- వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

# వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీ: శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# కుటుంబంతో కలసి పోయిన బాబు

అమరావతి: ఓసామాన్యుడి ఇంటికవి వెళ్లి వారిని పరామర్శించిన సిఎం చంద్రబాబు... వారింట్లో వారికే చాయ్ అందించారు. తానే స్వయంగా ప్లేట్లో పెట్టుకుఇన కుటుంబ సభ్యులకు స్వయంగా అందించారు. ఈ సంఘటనతో వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. పేదలకు సేవ చేస్తూ.. వారికి అన్నివేళలా అందుబాటు-లో ఉంటానని సీఎం చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు శనివారం పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటు-ంబాలతో సీఎం మాట్లాడారు. ఓ సామాన్యుడి ఇంటికి వెళ్లిన సీఎం.. కుటు-ంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అందరికీ స్వయంగా కాఫీలు అందించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు చొరవకు ఆ కుటు-ంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాధం



**గజ్వేల్:** తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని

కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు-సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే

కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి-÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్,

హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు- మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరయ్యారు.

# గచ్చీబౌలి భూమలుపై దుష్ప్రచారం




సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మిర్జా, రవీనా రండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు విజ్ఞప్తి

చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్సును సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను

# హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక



**సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ**

**విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు**

హైదరాబాద్: హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు.

# ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకలు

### దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి

### ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, ఏప్రిల్ 05:-** ఉదయం న్యూస్ :



పేదరికంలో పుట్టి మహోన్నత స్థాయికి ఎదిగి దేశానికీ ఉప ప్రధానిగా డా. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో పాటు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మునిసిపల్ ఛైర్పర్సన్ మాబున్నిసా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అన్ని దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విక్టోరియా రీడింగ్ రూమ్ ఆవరణలో సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశానికీ ఉప ప్రధానిగా డా. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎనలేనివని ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. అప్పటి చట్టాలు, వివక్ష లేని సమసమాజం ఏర్పాటు చేసిన మహనీయులు బాబుజగ్జీవన్ రామ్ అన్నారు. డా బి.ఆర్ అంబేద్కర్ కూడ ఒక దళితులకే కాదు మనందరికీ నాయకులన్నారు. ప్రధాన కేంద్రంలో మంచి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు సేవలు అందించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డు ఇచ్చేందుకు అన్ని సంఘాల నాయకులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ భరత జాతి సమగ్రతకు, జాతి, మతం, కులం, వర్గం అనేది ఉండకుండా దేశ అభివృద్ధిపై ప్రతి పౌరునికి బాధ్యత ఉండాలన్నది డా. బాబు జగ్జీవన్ రామ్ తపన అన్నారు. ఈ విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కలెక్టర్ కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో భారత దేశపు ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇండోపాక్ విప్లవంలో కీలకపాత్ర పోషించారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవం, కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికుల సంక్షేమం, రైల్వే, రవాణా మంత్రులుగా ఎన్నో పదవులు అలంకరించి ప్రజలకు అత్యంత ఉపయోగపడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారని కలెక్టర్ తెలిపారు. దేశ అభివృద్ధికి అవసరమయ్యే ఒక వ్యవస్థను పటిష్టం చేశారన్నారు. ఆయా సంస్కరణలు ఈనాటికి అవలంబిస్తున్నామంటే ఎంత గట్టి పునాదులు వేశారో నేటి విద్యార్థులు అందరూ అర్థం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అన్ని రంగాలలో ఉన్నతమైన వ్యక్తులుగా రాణించాలంటే చదువే మూలమని విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు సమాజ అభివృద్ధికి ఉపయోగపడాలన్నారు. ఈ నెలలో బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, బి.ఆర్. అంబేద్కర్ మహోన్నత వ్యక్తుల జయంతులను జరుపుకుంటున్నామని వారి స్ఫూర్తిదాయమైన ఆశయాలను ఆచరణలో పెట్టి భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దళిత సంఘుల నాయకులైన కొమ్ముపాలెం శ్రీనివాస్, బాలస్వామి, లింగన్న, చిన్న వెంకటస్వామి, ఒకటవ వార్డు కౌన్సిలర్ నాగార్జున, శ్రీరాములు, వెంకటసుబ్బయ్య, చిటికల సలోమి, లక్ష్మీ శ్రీనివాస్, నరసింహయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందేవిధంగా కార్యరూపం దాల్చడానికి ప్రధాన కారణం ఎందరో మహానుభావులు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భారత దేశానికీ డా. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు , దళిత , ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

## టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు ప్రతాప్ యాదవ్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బొంది మడుగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ యండ చౌడప్ప నేతృత్వంలో గ్రామ సర్పంచ్ సలహాదారులు ప్రతాప్ యాదవ్ గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సలహాదారులు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువతి యువకులు ఎవ్వరూ కూడా నష్టపోకూడదని పార్టీ కోసం పని చేసిన టీడీపీ కుటుంబ సభ్యులు బాగుకోసం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తలు అభిమానులు మహిళలు యువతి యువకులు ఎవ్వరి కుటుంబాలలో అయినా ప్రమాదవశాత్తు మరనించినా,సాదారణ మరణాలు సంభవించినా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మృతి చెందిన కుటుంబాలకు ప్రమాదంలో మరణిస్తే 5లక్షల రూపాయలను,సాదారణ మరణాలు సంభవించినా వారికి 2లక్షల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొంది మడుగుల టీడీపీ నాయకులు కార్యకర్తలు కాసీము,వార్డ్ మెంబర్ వీరేంద్ర,లక్ష్మి నారాయణ,రాముడు, నరేష్,ఈరన్న,రాజు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా ఖోఖో పోటీలు ప్రారంభం

ఖోఖో పోటీలను నిర్వహించిన ఆర్మీ జవానులు. ఖోఖో పోటీలను ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆర్మీ జవానులు నిర్వహించిన ఖోఖో పోటీలను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర శనివారం రోజున ప్రారంభించారు. ఈ పోటీల ప్రారంభోత్సవంలో భాగంగా తుగ్గలి జడ్పీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చందు నాయక్ క్రీడాకారుల కోసం అందజేసిన క్రీడా దుస్తులను క్రీడాకారులకు తుగ్గలి నాగేంద్ర అందజేశారు. అనంతరం క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని, ఈ పోటీలు కేవలం మానసిక ఉల్లాసం కోసమేనని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాబురావు, ఉపాధ్యాయులు,తుగ్గలి నాగేంద్ర తనయుడు వంశీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పట్ల తన బాధ్యతను చాటుకున్న ఆలూరు జనసేన ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఏప్రిల్ 5**



ఇటీవల మార్చి 28న తెర్నేకల్ గ్రామంలో జరిగిన దురదృష్టకర ఘటనలో, విద్యుత్ షాక్ కారణంగా ప్రతాప్ అనే యువకుడు అకాల మరణం చెందారు. ఈరోజు వారి కుటుంబాన్ని ఆలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప కలిసి పరామర్శించి, తన సొంత నిధుల నుంచి రూ. 1,50,000/- (ఒక్క లక్ష యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు. ఇది చూసి నిజంగా ప్రజల పట్ల ఉన్న సానుభూతి మరియు బాధ్యతాభావం స్పష్టంగా తెలుస్తోంది. ఇంతలోనే, వైకాపా పార్టీకి చెందిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ప్రమాదం జరిగిన రోజు పత్తికొండ పోస్టుమార్టం దగ్గరకు వచ్చి, ప్రభుత్వాన్ని మరియు అధికారులను తప్పుపడుతూ ఆరోపణలు చేశారు. అయితే, ఇది పూర్తిగా ప్రమాదవశాత్తుగా జరిగిన ఘటన అని చెప్తూ, దానిపైనా రాజకీయ లాభం కోసం శవ రాజకీయాలు చేయడం సరికాదని వెంకప్ప స్పష్టం చేశారు. "దమ్ముంటే అసెంబ్లీలోకి వెళ్లి ప్రజల సమస్యలపై మాట్లాడండి... ఇక్కడ శవ రాజకీయాలు చేయొద్దు" అని పేర్కొన్నారు.

## ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(ఆప్టా)




రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె ప్రకాష్ రావు గారిని ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ (%AIPTF) National Executive Committee Meeting , Bangalore% యందు శ్రీ రామోజీ గౌడ కర్ణాటక టీచర్ %MLC% (ఇంతకు ముందు కర్ణాటక ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ నాయకుడు , కర్ణాటక టీచర్స్ MLC యందు ఉన్న ఒకప్పటి ప్రైమరీ టీచర్) గారిచే సన్మానం.

## విలేకరి పై జేసీబీ యజమాని కక్ష పూరితమైన దాడి

### మాదిగ నా కొడకా ఇప్పుడు తప్పించుకున్నావ్ నిన్ను వదలను చంపేస్తా..

### అక్రమాలను సెల్ ఫోన్ లో తీసినందుకు పలుమార్లు ఇదే విలేఖరి పై దాడి..

### ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు తవ్వేస్తా నువ్వు ఎవరు ఫోటోలు తీయడానికి జెసిబి యజమాని నిర్వాకం..

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఏప్రిల్ 5**





చేస్తున్న అక్రమాన్ని సెల్ ఫోన్ లో తీసినందుకు దళిత విలేఖరి భీమన్న పై రక్తం కారేలా జెసిబి యజమాని కన్నప్ప (రిటైర్మెంట్ ఆర్మీ) దాడి చేశారు. ఈ ఘటన దేవనకొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కరిడికొండ గుట్ట, కొండ నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టి ని ఫ్లాట్ లలోకి తరలిస్తున్న విషయం తెలుసుకున్న (పల్లె సాక్షి) దళిత విలేఖరి శనివారం అక్కడికి వెళ్లి జరుగుతున్న అక్రమ తవ్వకాలను సెల్ ఫోన్ లో చిత్రీకరించాడు. ఇలా చిత్రీకరించినందుకు జెసిబి యజమాని కన్నప్ప దళిత విలేకరిపై రక్తం కారేలా దాడి చేసి చంపడానికి కూడా ప్రయత్నించాడు. మాదిగ నా కొడకా ఇప్పుడు తప్పించుకున్నావ్ మరోసారి రిక్కీ వేసి నిన్ను చంపేస్తా ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకోపో. ఊరు వదిలిపోయేటట్లు చేస్తా నిన్ను. ఇలా జెసిబి యజమాని అనడం న్యాయం కాదని స్థానికులు తెలిపారు. విలేఖరి పై జెసిబి యజమాని దాడి చేసిన వీడియోలు, బెదిరించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లుకొడుతున్న విషయం అందరికి తెలిసిందే. వార్త కవరేజ్ కోసం వెళ్లిన విలేకరని చూడకుండా బండరాళ్లతో దాడి చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇలా పలుమార్లు ఎర్ర మట్టి, ఇసుక అక్రమంగా తరలిస్తున్న సంఘటనపై పేపర్లో రాస్తే ఇదే విలేఖరి పై దాడి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. నిత్యం ఎర్ర మట్టి అక్రమ రవాణా జరుగుతుందని, ఈ అక్రమ రావాణా కారణంగా భూగర్భ జలాలు ఇంకి పోయి గ్రామ ప్రజలు ఇబ్బంది పడతారని గ్రహించిన పల్లె సాక్షి రిపోర్టర్ అక్కడికి వెళ్లి అక్రమాలను సెల్ ఫోన్లు బంధించినందుకు రక్తం కారేలా దాడి చేసినట్లు గమనించిన స్థానికులు వివరించారు. ప్రభుత్వ ధనాన్ని దోచుకుపోతున్న ఉన్నతాధికారులు ఈ వైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఈ అక్రమ రవాణా సంఘటనపై ఆర్డిఓ, ఎమ్మార్వో, ఇరిగేషన్ శాఖ కు పలుమార్లు సమాచారం ఇచ్చిన పట్టించుకోకపోవడం అన్యాయమని జర్నలిస్టు సంఘాలు తెలిపాయి. ఇలా విలేకరిని చూడకుండా దాడి చేయడం పట్ల జర్నలిస్టు సంఘాలు మండిపడ్డాయి. దాడి చేసిన జెసిబి యజమానిపై వీడియోలు, ఫోటోలు ఆధారలతో సహా కలెక్టర్ ను కలిసి వివరిస్తామని జర్నలిస్టు సంఘాలు తెలిపాయి.

## ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !

జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణ్యాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది. చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్లు, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియాలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యధేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి ఇటీవల ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వటంల్గ÷జ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌ల ను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది.

## కులాల కుంపట్లో చలికాచుకుంటున్న రాజకీయ పార్టీలు !



ఏరోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్ధరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది. బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తమ మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వమైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**



భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి సమ సమాజ స్థాపనకై కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు సున్నిపెంటలోని స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,సమ సమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు,మహనీయుడు భారత స్వాతంత్ర సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు.ఈ 118 జయంతి వేడుకలను పురస్కరించుకొని %వీ=ూా% కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగు యూనివర్సిటీ డీన్ గారు డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ తన జీవిత కాలమంతా బడుగు,బలహీన వర్గాల దళితుల అభ్యున్నతి కోసం, పాటుపడ్డారని,భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని,నిరంతరం దళిత ప్రయోజనాల కోసం కృషి చేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని వాటిని నెరవేర్చేందుకు కృషి చేయాలని సూచించారు.అనంతరం బస్టాండ్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళిని అర

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి.-బాబు జగజీవన్ రామ్. యుటిఎఫ్ డోన్

**ఉదయం న్యూస్:-**



డోన్ ప్రాంతీయ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.దేశంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి , అణగారిన వర్గాల వారికి సరైన న్యాయం జరగాలంటే రాజ్యాధికారం బడుగు బలహీన వర్గాల వారి చేతుల్లో ఉండాలని అంబేద్కర్ బలంగా విశ్వసించారు. ఈ సూత్రాన్ని నమ్మి, ఆచరించిన వారిలో బాబు జగజ్జీవన్ రాం ఒకరు అని యుటిఎఫ్ జిల్లా పూర్వ గౌరవ అధ్యక్షులు ఎన్ఎస్ బాబు , జిల్లా గౌరవ అధ్యక్షులు బి వై సుబ్బరాయుడు అన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు లతీఫ్, డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ అవిరళ కృషి చేసిన బాబూ జగజ్జీవనరాం పాత్ర చిరస్మరణీయమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు డోన్ మండల ఉపాధ్యాయులు లతీఫ్, బాల రంగారెడ్డి, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, మధు రాజశేఖర్ ప్రసాద్ భాస్కర్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, రహీం ,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13 న మోటకట్ల లో ఉచిత కంటి వైద్యం శిబిరం.

**రాయచోటి, ఏప్రిల్05 (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలోని సంబేపల్లి మండలంలోని మోటకట్ల వంగి మల్ల వాండ్ల పల్లెలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 13న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పి రామచంద్రారెడ్డి( శ్రీ సిటీ) తెలిపారు .తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరబిందో కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లకు అర్హులైన వారిని గుర్తించి వారిని తిరుపతి అరబిందో హాస్పిటల్ కు తీసుకెళ్లి ఆపరేషన్ పూర్తయిన తర్వాత తిరిగి వారి స్వగ్రామాలకు పంపడం జరుగుతుందన్నారు . ఈ ఉచిత వైద్య శిబిరంలో భోజనంతోపాటు ఆపరేషన్లకు అర్హులైన వారిని తిరుపతికి పంపించేందుకు రవాణా సౌకర్యం కూడా ఉచితంగా కల్పిస్తున్నట్లు వివరించారు కావున సంబేపల్లి మండలం తో చుట్టుపక్కల మండలాలలోని ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: పలవలి రామచంద్రా రెడ్డి

మానవసేవయే మాధవసేవ అనే స్ఫూర్తితో" మేము మార్చి 13, 2025 న (ఆదివారం) రాయచోటి నియోజక వర్గం సంబేపల్లె మండలం మోటకట్ల వద్ద ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ఇది గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు కంటి చూపును ప్రసాదించేందుకు మా వంతు ప్రయత్నిస్తున్నాము.చాలా గ్రామాలలో, వృద్ధులు కు సరైన ప్రచారం, అవగాహన లేకపోవడం మరియు సరైన మార్గదర్శకత్వం కారణంగా వృద్ధులు తరచుగా కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. పేదల కంటి సమస్యలను పరిష్కరించడానికి, మరియు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర అరవింద్ ఐ హాస్పిటల్ యొక్క ఉదారంతో , ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు .ఈ కంటి వైద్య శిబిరానికి వచ్చే ప్రజలు కచ్చితంగా వారి ఆధార్ కార్డులను తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ శిబిరం శస్త్రచికిత్స అవసరమయ్యే రోగులను గుర్తిస్తుంది.

అర్హత కలిగిన వ్యక్తులు చికిత్స కోసం తిరుపతికి రవాణా చేయబడతారు మరియు ఆపరేషన్లు పూర్తయిన తరువాత మరుసటి రోజు వారి గ్రామానికి తిరిగి తీసుకురాబడతారు. ఈ సందేశాన్ని చాలా విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహాయపడమని నేను మిమ్మల్ని దయచేసి మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను, తద్వారా అవసరం ఉన్నవారు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పేద ప్రజల భవిష్యత్తు కోసం కృషిచేసిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**






పేద ప్రజల భవిష్యత్తు కోసం కృషిచేసిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఆని తుగ్గలి ఎంపీపీ ఆర్.రామాంజనమ్మ అన్నారు.శనివారం ఎంపీడీవో కార్యాలయంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు జరిగాయి.ఈ వేడుకలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలను ఎంపీపీ ఆర్ రామాంజనమ్మ వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో దేశానికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో శభాష్పురం గ్రామపంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు గూటుపల్లె రవి, జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, అదేవిధంగా తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం నందు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు,వీఆర్వో తిమ్మయ్య లు బాబు జగజ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం..

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అమ్మ సేవా సమితి వ్యవస్థాపకులు, సమాజ సేవకుడు డా. బిజ్జల నగేష్ శనివారం 100 మంది పేదలు,అనాథలు, సంచార జీవులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ మాజీ ఉప ప్రధానిబాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మురికివాడలో నివసించే పేదలకు ఆయన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగాస్థానిక సద్దాం కాలనీ, ఎద్దుల పాపమ్మ కళాశాల గ్రౌండ్లో, రోడ్ల పైన యాచకులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిజ్జల నగేష్ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంత విశిష్టమైనదని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదలు, అభాగ్యులు మన దేశంలో ఎందరో ఉన్నారని తెలిపారు. భగవంతుడు ఇచ్చిన దానిలో ఇలా కొంత మొత్తాన్ని సమాజ సేవకు ఖర్చు చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉందని డాక్టర్ బిజ్జాల నగేష్ వివరించారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల పట్ల ముందుకు రావాలని సమాజ సేవకుడిగా ఉత్తమ అవార్డు గ్రహీత డా.నగేష్ పిలుపునిచ్చారు.

## నేను చచ్చిపోయినా బాగుండేది అమీన్‌పూర్ ముగ్గురు పిల్లల తండ్రి ఆవేదన:

**సంగారెడ్డి ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రియుడి కోసం ముగ్గురు పిల్లల్ని హతమార్చిన రజిత భర్త ఎమోషనల్ వ్యాఖ్యలు చేశారు. నాతో ఉండటం ఇష్టం లేకపోతే ఇష్టమున్న వాడితో వెళ్ళిపోవాల్సింది. పిల్లలు పదేపదే గుర్తొస్తున్నారు. నేను చనిపోయినా బాగుండేది. బతికుండి క్షణక్షణం చస్తున్నాను అంటూ ఆవేదన వ్యక్తంచేశాడు.ప్రియుడితో అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని ఓ మహిళ తన కన్న బిడ్డలకు విషం ఇచ్చి హతమార్చిన ఘటన ఇటీవల అమీన్‌పూర్‌లో కలకలం రేపింది. ఈ ఘటనపై ఆ ముగ్గురు పిల్లల తండ్రి గుండెలు పగిలేలా ఆవేదన చెందుతున్నాడు. తనను నమ్మించి తన భార్య గొంతు కోసిందని, తన ప్రాణానికి ప్రాణమైన పిల్లల్ని అతి కిరాతకంగా హత్య చేసిందని అంటున్నాడు. తాజాగా తన బాధను మీడియాతో పంచుకున్నాడు. ఏడుద్దామంటే కంట్లో నుంచి నీళ్లు రావడం లేదని చెప్పాడు.

నేను చచ్చిపోయినా బాగుండేదితనతో ఉండటం ఇష్టం లేకపోతే, తనకు చెప్పకుండా ఇష్టం ఉన్న వాడితో వెళ్ళిపోవాల్సిందని బాధను బయటపెట్టాడు. పిల్లలకి విషమిచ్చి ఊపిరి ఆడకుండా చంపేసి తాను యాక్టింగ్ చేసిందని, ఆ విధంగా తప్పించుకోవాలని చూసిందని అన్నాడు. తన ఆస్తి కోసమే ఆమె ఇదంతా చేసిందని అన్నాడు. అందువల్లనే ఇంత క్రూరత్వానికి పాల్పడిన తన భార్యను, దీనికి కారణమైన శివను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశాడు. తాను చనిపోయినా బాగుండేదని, బతికుండి క్షణక్షణం చస్తున్నానని గుండె పగిలే మాటలు మాట్లాడాడు. క్షణక్షణం తనకు తన పిల్లలే గుర్తొస్తున్నారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.

సీన్ టు సీన్ జరిగిందిదే:

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని ఓ తల్లి తన కన్న బిడ్డలను చంపిన ఘటన అమీన్?పూర్ లో చోటుచేసుకున్న ఘటనలో సంచలన విషయాలు బయటకువచ్చాయి. బుధవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కేసు వివరాలను ఎస్పీ పరితోష్ పంకజ్ మీడియాకు వెల్లడించారు. మీన్పూర్ మున్సిపాలిటీ రాఘవేంద్ర కాలనీలో అవురిజింతల చెన్నయ్య భార్య రజిత కాపురం ఉంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా పనిచేస్తుండగా రజిత ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తుంది. వీరికి సాయికృష్ణ, మధుప్రియ, గౌతమ్, ముగ్గురు పిల్లలున్నారు. చెన్నయ్య మొదటి భార్య చనిపోవడంతో లావణ్యను రెండో పెండ్లి చేసుకున్నాడు. రజితకు, చెన్నయ్యకు 20ఏళ్ల ఏజ్ గ్యాప్ ఉంది.

గెట్ టు గెదర్ పార్టీలో శివతో పరిచయం

అయితే ఆరు నెలల క్రితం జరిగిన పదవ తరగతి గెట్ టు గెదర్ పార్టీలో రజితకు తన క్లాస్మేట్ అయిన శివతో పరిచయం మరింతగా పెరిగింది. నెంబర్స్ మార్చుకుని మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. దీంతో ఇది వివాహేతర సంబంధానికి దారి తీసింది. చాలా సార్లు శారీరకంగా కూడా కలిశారు. భర్తతో ఏజ్ గ్యాప్ ఉండటం, ప్రియుడి మోజులో బాగా మునిగి తేలిన రజితకు భర్త, పిల్లలపై ప్రేమ పూర్తిగా తగ్గిపోయింది. శివకు ఇంకా పెళ్లి కాకపోవడంతో, ఎలాగైనా అతన్ని పెళ్లి చేసుకొని జీవితాంతం సుఖంగా ఉండాలని రజిత భావించింది. ఇందుకోసం తనను పెళ్లి చేసుకోవాలంటూ శివ ముందు ప్రపోజల్ పెట్టింది. ఒకవేళ నీకు పెళ్లి కాకపోయి, పిల్లలు లేకుండా ఉంటే కచ్చితంగా తాను పెళ్లి చేసుకుంటానని శివ చెప్పాడు. దీంతో భర్త, పిల్లల అడ్డు తొలిగించుకుని ప్రియుడితో సుఖంగా ఉండాలని రజిత స్కెచ్ వేసింది. 2025 మార్చి 27న సాయంత్రం 6 గంటలకు పిల్లలను చంపేస్తానని శివకు చెప్పింది రజిత. ఆ పని త్వరగా పూర్తి చేయాలన్నాడు శివ,

ప్లాన్ లో భాగంగా పెరుగులో విషం

ప్లాన్ లో భాగంగా రజిత పెరుగులో విషం కలిపింది. పిల్లలకు పెరుగుతో అన్నం పెట్టింది. భర్త చెన్నయ్య మాత్రం పప్పుతో మాత్రమే అన్న తిని ఫోన్ రావడంతో పనికోసం బయటకు వెళ్లాడు. రాత్రి 11 గంటలకు వచ్చి చూసేసరికి పిల్లలు ముగ్గురు విగత జీవులుగా పడి ఉన్నారు. రజిత మాత్రం కడుపు నొప్పిగా ఉందంటూ నాటకం ఆడింది. వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్చారు చెన్నయ్య .ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు. ముందుగా మహిళ భర్త చెన్నయ్యను అనుమానించిన పోలీసులు చివరికి తల్లే హంతకురాలిని తేల్చారు. రజిత ఆమె ప్రియుడు శివను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




నేడు స్వాతంత్ర్య సమరయోధుడు బడుగు బలహీన వర్గాల నేత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని సమతా దివస్ యావత్ భారతజాతి జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రభుత్వ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం సురేష్ మరియు విద్యార్థులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అర్పించి బాబు జగ్జీవన్ రావ్ కి జై భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షులు టి అమిర్ భాష మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు కుల రహిత సమాజం కోసం బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన సంఘసంస్కర్తగా సామాజిక సమానత్వం కోసం పోరాడిన నేతగా స్వాతంత్ర్య సమరయోధుడిగా భావితరాలకు ఆదర్శం బాబు జగ్జీవన్ రామ్ గారు మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ తంతి తపాలా శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, కార్మిక ఉపాధి శాఖ మంత్రిగా, రక్షణ మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయి వారు వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో ఆహార ధాన్యాల స్వయం పోషకత్వం సాధించి హరిత విప్లవానికి నాంది పలికారు 1971లో రక్షణ మంత్రిగా బంగ్లా విముక్తి విముక్తి సందర్భంలో పాకిస్తాన్ ఓడించడంలో ప్రజలు మన్ననలు పొందారు కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో కీలకమైన చట్టాలను అమలు పరచడంలో చేసిన కృషి ఎనలేనిది వారి సేవలకు ప్రభుత్వం భారతరత్నగా గౌరవించింది

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**

కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కనిగిరి నియోజకవర్గ అశేష ప్రజానీకానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాములవారు వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో జన్మించారు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగిందని, సీతా సమేతంగా అయోధ్యలో శ్రీరాముల వారి పట్టాభిషేకం జరిగింది. బ్రహ్మదేవుడు వాల్మీకి మహర్షికి ఇచ్చిన వరం రామ ఆయనం రామాయణం అంటే రాముని ప్రయాణం.



రాముని మార్గమంతా ప్రయాణమంతా ధర్మమయం, చేసినదంతా ధర్మహితం, ప్రజాహితం, జాతి హితం, ధర్మనిష్టని కార్యదీక్షని తను తన జీవితమంతా ఆచరించి చూపిన ధర్మమూర్తి వేదమూర్తి అందుకే రామరాజ్యం అన్నారని దారపనేని పేర్కొన్నారు. చైత్ర శుద్ధ నవమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ కళ్యాణం ఉత్సవం వైభవోపేతంగా జరుపుతారని, భద్రాచలం అయోధ్యను తలపించే విధంగా ఉంటుందని దారపనేని పేర్కొన్నారు.

## తెలంగాణ కొత్త సిఎస్ గా కె.రామకృష్ణారావు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది, 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి, 2021 జనవరి నుంచి సి ఎస్ గా వ్యవహరిస్తున్నారు.ఆమె పదవి కాలం వచ్చే నెలతో ముగియనుంది ఈ నేపథ్యంలోనే తదుపరి సిఎస్ గా కె. రామకృష్ణారావు, పేరును ఖరారు చేసినట్లు సమాచారం.1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన రామకృష్ణారావు తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు. రామకృష్ణారావు వచ్చే ఆగస్టులో రిటైర్? కానున్నారు. ప్రస్తుతమున్న ఐఏఎస్‌ల్లో శశాంక్?గోయల్? తరువాత సీనియర్‌గా రామకృష్ణారావు ఉన్నారు. ఆర్థిక శాఖలో ఆయన చేసిన సేవలు, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో ఆయన కున్న అనుభవం తొడ్పడు తుందని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆయనను సీఎస్‌గా నియమించాలనే ఆలోచన చేసినట్లుగా సమాచారం.

రామకృష్ణారావు గతంలో నల్గొండ జాయింట్? కలెక్టర్‌గా, గుంటూరు కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుత సీఎస్?శాంతి కుమారి, తన సర్వీసుకు వీఆర్ఎస్ తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లుగా తెలిసింది. ఆమె వీఆర్ఎస్?నిర్ణయాన్ని వచ్చేవారం ప్రకటించనున్నట్లుగా సమాచారం. దీంతో కొత్త సీఎస్‌గా కె. రామకృష్ణారావును నియమించేందుకు ప్రభు త్వం నిర్ణయించి నట్లుగా సమాచారం. వాస్తవంగా శాంతి కుమారి ఈనెలఖరున పదవీ విరమణ చేయనున్నారు. అంత కంటే ముందుగానే ఆమె వీఆర్ఎస్? తీసుకోవాలని ఆలోచన చేస్తున్న ట్లుగా తెలిసింది. వీఆర్ఎస్? తరువాత శాంతి కుమారి ని చీఫ్?ఇన్ఫర్మేషన్?కమిషనర్‌గా నియమించ నున్నట్లుగా సమాచారం. ఆమె నియామకం ఇప్పటికే ఖరారు అయిందని, కేవలం అధికారిక ప్రక్రియ మాత్రమే జరగాల్సి ఉందని తెలి సింది.

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధికి టీటీడీ చేస్తున్న క్రుషి భేష్ధూప దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయం.

కరీంనగర్ లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించండి


2023 లోనే కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించింది.అదే ఏడాది మే 31న కరీంనగర్ లోని 10 ఎకరాల స్థలంలో భూమి పూజ కూడా జరిగిందినాటి నుండి నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు,టీటీడీ ఆలయ నిర్మాణం కోసం కరీంనగర్ సహా పొరుగు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్నారు.టీటీడీ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోండి.



बंडी संजय कुमार
BANDI SANJAY KUMAR

## అఘోరీ చెర నుంచి బయటపడ్డ మంగళగిరి అమ్మాయి: శ్రీవర్షిణి

**ఎపి, ఉదయం న్యూస్**



వివాదాస్పద లేడీ అఘోరీ చెర నుంచి మంగళగిరి అమ్మాయి శ్రీ వర్షిణి ని గుజరాత్ పోలీసులు విడిపించారు. గత నెలలో మంగళగిరిలో శ్రీ వర్షిణీ తల్లిదండ్రుల ఇంట్లో బస చేసిన అఘోరీ మాయమాటలు చెప్పి శ్రీ వర్షిణిని లోబరుచుకుంది. గత నెల రోజులుగా శ్రీవర్షిణి అఘోరీతో కలిసి ఉంటుంది. తమ కూతురుకి మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లిందని శ్రీవర్షిణి తల్లిదండ్రులు మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. తొలుత శ్రీవర్షిణి మేజర్ అని బుకాయించిన అఘోరీ శుక్రవారం గుజరాత్ పోలీసులకు చుక్కలు చూపే ప్రయత్నం చేసింది. గుజరాత్ పోలీసులు తమ స్టైల్ లో మర్యాదలు చేయడంతో అఘోరీ లొంగిపోయింది. శ్రీవర్షిణి కుటుంబ సభ్యులు గుజరాత్ కు వెళ్లి ఆమెను విడిపించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పూర్తి సహాయాన్ని అందిస్తాం

టీడీపీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పలు చోట్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దీంతో రైతులు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారని తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ధైర్యంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని, రైతుల కోసం ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించి వారిని ఆదుకుంటామని తెలిపారు. ఇప్పటికే నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను సైతం ఆదేశించినట్లు పేర్కొన్నారు. మరియు ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడుతో మాట్లాడడం జరిగింది త్వరలోనే రైతులకు న్యాయం చేయాలని కోరడమైనది.

## అకాల వర్షాలు నేలకొరిగిన అరటి తోటలు,

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ నియోజకవర్గం లో కురిసిన అకాల వడగండ్లు గాలులతో కూడిన వర్షాలకు వందలాది ఎకరాలలో అరటి తోటలు నేలమట్టమయ్యాయి వివరాలలోకి వెళితే కడప జిల్లా అవధూత కాశి నాయన మండలం లోని సావి శెట్టి పల్లి గ్రామంలో రైతులు సుమారు వెయ్యి ఎకరాలు అరటి తోటలు సాగు చేశారు గురువారం రాత్రి కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంట పూర్తిగా నేలమట్టమయ్యాయి దీంతో ఆ గ్రామంలోని రైతులు లబోదిబో అంటున్నారు కోతకు వచ్చిన ఈ దిశలో పంట పూర్తిగా నేలపాలు కావడం తో రైతుల బాధలు వర్ణనాతీతం చంద్ర ఓబుల రెడ్డి అనే ఓ రైతుకంగా 14 ఎకరాల లో అరటి పంటను సాగు చేసి సుమారు 20 లక్షల పైగా పెట్టుబడి పెట్టాడని ఇప్పుడు పంట పూర్తిగా నేలపాలు అయిందని ఆ రైతు గోడును వెళ్ళబోసుకున్నాడు రెండు రోజులు వర్షాలు రాకుండా ఉండి ఉంటే తను పెట్టిన పెట్టుబడిన వచ్చేదని ఇప్పుడు ఏమి చేయాలని అప్పులు చేసి సాగు చేసిన పంట చేతికి రాక నేలపాలు కావడంతో ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అప్పు ఇచ్చినవారు తమ అప్పులు వడ్డీలతో సహా కట్టమని వెంటపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తీరా చూస్తే నోటికి వచ్చిన ఈ పంట నేడో రేపో కోతలు కోసి చేసిన అప్పులు తీర్చుకోవచ్చని ఆనందంగా ఉన్న ఆ రైతు రాత్రి కురిసిన అకాల వర్షాల కారణంగా పూర్తిగా నష్టపోయారు ఈ పంట నష్టపోయిన అటు ప్రభుత్వ అధికారులు ఇటు పాలకపక్ష నాయకులు స్పందించి ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు చేసిన అప్పులు తీర్చలేక చేతికి వచ్చిన పంటలు నేల పగలు కావడంతో మాకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## బద్వేల్ లో ఘనంగా బాబు జగజ్జివన్ రామ్ జయంతి వేడుకలు

బద్వేలు ఉదయం ప్రతినిధి



స్వాతంత్ర సమరయోధుడు, మొట్టమొదటి భారత ఉప ప్రధాని 40 సంవత్సరాలుగా ప్రజాసేవ కోసం దళిత గిరిజన వెనుకబడిన తరగతుల కోసం అంబేద్కర్ రాజ్యాంగ లో కల్పించిన దళితుల హక్కుల కోసం పోరాడిన బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా కడప జిల్లా బద్వేల్ పట్టణంలో దళిత హక్కుల పోరాట సమితి, రజక వృత్తిదారుల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నాగ దాసరి ఇమ్మానుయేలు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ రజక వృత్తుల దారుల సమైక్య జిల్లా నాయకులు పొంగూరు నాగరాజు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో 1973లో ఎమ్మెల్యేగా గెలిచి అప్పటినుంచి చనిపోయినంత వరకు దళిత గిరిజన వెనకబడి తరగతుల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ అని వారు కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్క దళిత గిరిజన వెనుకబడిన తరగతుల వారు పయనించాలని ఆయన జయంతి సందర్భంగా రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను అరికట్టే దానికి అందరం కలసి,భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, అదేవిధంగా రాజ్యాధి కారాన్ని సాధించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ బ్రహ్మయ్య సుధాకర్ ఎప్పి రామ్, మహేష్ బాలకృష్ణ శివ ప్రవీణ్ టైటానిస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పెట్రోల్ బంక్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ శంకుస్థాపన.

ఉదయం న్యూస్ వనపర్తి.



జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ ప్రారంభంపాల్గొన్న %DGP% జితేందర్ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణ శివారు రాజపేట వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ పంప్ నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర %DGP% జితేందర్ ఐపీఎస్ తో పాటు, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా డిజిపి కి ఎమ్మెల్యే శాలువాలతో పుష్పగుచ్ఛంతో సన్మానించి సాదరంగా ఆహ్వానించారు అనంతరం %MLA% మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోరాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారుబాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీసులు ఎల్లవేళలా ఉండి సేవలు అందించాలని సూచించారుకార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, శ్రీ జూపల్లి కృష్ణారావు . దేవరకద్ర ఎమ్మెల్యే, జి,మధుసూదన్ రెడ్డి తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఇజీ రమేష్ రెడ్డి ఐపీఎస్ మల్టీ జోన్-౨౨ ఐజి సత్యనారాయణ ఐపీఎస్ జోగులాంబ జోన్ -7 డిఐజి ఎల్ ఎస్ ,చౌహన్ ఐపీఎస్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్, పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి పట్టణం లోని ఆరో వార్డ్ పాన్గల్ రోడ్డు ఫరీద్ రైస్ మిల్ దగ్గర ఉన్న కల్లు దుకాణం వెనక రోడ్డులో ఇరువైపులా డ్రైనేజీ లేక మురుగునీరు రోడ్డుపై పారుతుంది.ప్రజలు మురికి నీరులోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నది. మున్సిపల్ కమిషనర్ స్పందించి రోడ్డుకు ఒక్క పక్కన అయినా డ్రైనేజీ ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగింది. మున్సిపల్ సిబ్బంది వెంటనే రోడ్డుపై ఉన్న చెత్తాచెదారం తొలగించి నీరు ముందుకు పారే విధంగా చూడాలని కోరడం జరిగింది. సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య.

# బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

రాయచోటి, ఏప్రిల్ 05:(ఉదయం ప్రతినిధి)



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....బాబు జగ్జీవన్ రామ్ సామాన్య కుటుంబంలో జన్మించి, స్వాతంత్ర్య సాధనలో విశేష కృషి చేశారన్నారు. భారత దేశ ఉపప్రధానిగా, భారత ప్రభుత్వంలో కార్మిక శాఖామంత్రి గా,వ్యవసాయ శాఖ మంత్రిగా, పార్లమెంటులో సుదీర్ఘంగా పనిచేసిన పార్లమెంట్ సభ్యునిగా చరిత్రలో నిలిచిన మహనీయుడన్నారు. దేశంలో ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి బడుగు,బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసిన మహానేత బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. పలు ఉద్యమాలు చేసి కార్మిక చట్టాల్లో,వ్యవసాయ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. దేశ.ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుల్లో బాబు జగజీవన్ రామ్ మొదటి వరసలో ఉంటారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జగ్జీవన్ రావ్ ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ,ఎస్సి ,ఎస్టీ, మైనార్టీలకు అన్ని రంగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. బాబు జగ్జీవన్ రావ్ దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జరుపుకుంటున్న టిడిపి నేతలు

# మాజీమంత్రి విడుదల రజనికి జైలు శిక్షా..?

అమరావతి, ఉదయం న్యూస్



విజిలెన్స్ తనిఖీల పేరుతో స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి సొమ్ము వసూలు చేసిన కేసులో మాజీ మంత్రి విడదల రజిని, తదితరుల పై పదేళ్ల వరకు జైలుశిక్షకు వీలున్న ఐపీసీ సెక్షన్ 386ని చేర్చినట్లు ఏజీ దమ్మాల పాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు.
పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి 2.20 కోట్లు వసూలు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం రజిని, ఆమె మరిది గోపి పిటిషన్లు వేశారు. కేసు నమోదు వెనుక రాజకీయ కారణాలున్నాయిని పిటిషనర్ల న్యాయవాదులు వాదించారు.
విజిలెన్స్ విచారణకు పిటిషనర్లు సహకరించారని బెయిలు మంజూరు చేస్తే దర్యాప్తునకు అవరోధం కలగదని చెప్పారు. ఏజీ వాదనల కోసం విచారణ ఈనెల 8కి వాయిదా పడింది.2020 సెప్టెంబర్? 4న పల్నాడు జిల్లా యడ్ల పాడు మండలం విశ్వనా థుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌ను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు.
స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, మూయించ కుండా ఉండాలంటే ఎమ్మెల్యే ని కలవాలని హుకుం జారీ చేశారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని కార్యాలయానికి వెళ్లి కలిశారు.
తన నియోజకవర్గ పరిధిలో వ్యాపారం నడవాలంటే అడిగినంత డబ్బులి వ్వాల్సిందేనని, మిగతా విషయాలు తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారితో చెప్పారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5 కోట్లు డిమాండ్ చేశారు.
ఆ తర్వాత ఆరు రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజి లెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి ఆర్‌వీ
ఈవోగా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా భారీ బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లి హడావుడి చేశారు.
ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే జాషువా విచారణకు వెళ్లారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ దాడుల సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక సిద్ధం చేశారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వాటిల్లిందనేది అందులో లేదు. ఈ నివేదిక డీజీకి సమర్పించలేదు.
అప్పట్లో ఈ సోదాల్లో పాల్గొన్న మిగతా అధికా రులను ఏసీబీ విచారించగా జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని ఆ తర్వాత విచారణ ఏమైందో కూడా తెలియదని వాంగ్మూలాలి చ్చారు.

# గచ్చిబౌలి భూముల వివాదానికి చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



హెచ్ సీయూ భూముల వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది వివాదంపై ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ శనివారం నుంచి హెచ్ సీయూ కార్యవర్గం, స్టూడెంట్స్ యూనియన్, మేధావులు, పర్యావరణ వేత్తలతో సంప్రదింపులు జరపనుంది. అటు సీఎస్, అటవీ, రెవెన్యూ అధి కారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం అయ్యారు.
సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత భట్టి, శ్రీధర్ బాబు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశా లను పాటిస్తామన్నారు. అలాగే విద్యార్థులపై దాష్టీ కంగా వ్యవహరించరాదని పోలీసులకు తెలిపినట్లు వివరించారు.
ఇక ఈ ముగ్గురు మంత్రులే ఇటీవల హెచ్ సీయూ ప్రతినిధులతో చర్చించారు. ఆ తర్వాతే హెచ్ సీయూ భూములు ఇంచు కూడా తీసుకోలేదని ప్రకటించారు. ఇప్పుడు ఆ ముగ్గురు మంత్రులే మరోసారి చర్చల కమిటీగా ఎంపికయ్యారు.
కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించడంతో అక్కడ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ శ్రీకారం చుట్టింది. చెట్లను కొట్టివేయడం ప్రారంభించింది. దీంతో విద్యార్థులు ఆందోళనలు చేశారు. ఆ భూములు వర్సిటీవని, చెట్లను నరకొద్దని, పర్యావరణాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే వివరణ ఇచ్చింది.
1975లో హెచ్ సీయూకి కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించింది. కానీ, భూ యాజమాన్య హక్కులు వర్సిటీకి బదిలీ చేయలేదు. రెవెన్యూ, అటవీ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 25లోని భూమిని ఏనాడూ అటవీ భూమిగా వర్గీకరించలేదు.
ఈ భూమి ఎప్పుడూ హెచ్ సీయూలో అంతర్ భాగం కాదని, గతంలో ఉన్న వివాదంపై హైకోర్టు తీర్పు అనంతరం ప్రభుత్వం ఆ భూమిని టీజీఐఐసీ అభ్యర్థన మేరకు ఆ సంస్థకు కేటాయించింది. ఈ భూమి లో భారీ పెట్టుబడులకు అవకాశం కల్పించడం వల్ల సుమారు 5లక్షల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది.
చెట్ల నరికివేతపై బీఆర్ఎస్, బీజేపీ సహా పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాయి. దీంతో కేంద్ర అటవీశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరింది.
అటు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత సహా అన్ని పనులను తక్షణం నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివాద పరిష్కార దిశగా దృష్టి సారించారు.
దీనికోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమి టీ నుంచే వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చలు జరపనుంది.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి 22 వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను .వనపర్తి జిల్లా కేంద్రంలో పాన్ గల్ రోడ్డు 22వ వార్డు గణేష్ నగర్ లో నిన్న మరణించిన నక్క శాంతమ్మ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన 22 వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను ఇట్టి కార్యక్రమంలో స్వామి, వాజీద్, సాయిబాబా,రాజు, చీరంజివి,శ్రీను,భరత్, శ్రీధర్ తదితరులు వున్నారు




## ప్రజా సమస్యలపై 45 రోజుల పాటు కమిటీలు వేస్తూ, వారోత్సవాలు, జరపాలని నిర్ణయం.

వనపర్తి జిల్లా.ఉదయం న్యూస్

ఈరోజు జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసంలో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ, అఖిలపక్ష ఐక్యవేదిక రిజిస్టర్ అయి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజా సమస్యలపై వినూత్నంగా వారోత్సవాలు జరిపాలని నిర్ణయించడం జరిగిందని, ఇంతకుముందు ప్రజలు వచ్చి సమస్యలు చెప్పేవారని, ఇకనుండి ప్రజల వద్దకే పోయి సమస్యలను స్వీకరించి వార్డు, ఊరు, మండలం, జిల్లా కమిటీలు వేయడం జరుగుతుందని, ప్రజలు చెప్పే సమస్యలన్నీ ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అవి పరిస్కారమయ్యే వరకు పోరాడుతామని, ఇప్పటివరకు మాపై జరిగిన దాడులు సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపై ఎవరైనా మాపై దాడులు చేయాలని చూస్తే ప్రజల సమక్షంలోని ఎదుర్కొంటామని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శివకుమార్, పుట్టపాక బాలు,పాషా,కుమార్, శ్రీనివాసులు, సురేష్, రాముడు, కృష్ణయ్య, నాగరాజు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా స్వర్ణరథోత్సవం

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం రోజు (05.04.2025) శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.
కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది.ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.అదేవిధంగా రథోత్సవంలో నామసంకీర్తన (భజన) కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఈనాటి స్వర్ణరథోత్సవంలో అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు,పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**

కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఆయన 117 వ జయంతి పురస్కరించుకొని స్థానిక కనిగిరి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజలకు సమాన హక్కుల కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు.స్వాతంత్ర్య సమర యోధులు,మానవతావాది, మహోన్నతమూర్తి, పదవులకే వన్నె తెచ్చిన అజాతశత్రువు, కార్మిక పక్షపాతి డా. బాబూ జగ్జీవన్ రామ్ అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోని ఉన్నంతంగా ఎదగాలని కోరారు.ఎన్నో శాఖలకు మంత్రిగా ఉప ప్రధానిగా బాబూజీ 30 ఏళ్లకు పైగా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మడతల కస్తూరి



రెడ్డి,దంతులూరి ప్రకాశం,ఆవుల భాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పులి శాంతి, తమ్మినేని సుజాత,రాచపూడి మాణిక్యాల రావు,చింతగుంట్ల సాల్మన్,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,సిరుప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,పోలక సిద్దారెడ్డి,గూడూరి అనిల్ కుమార్,అయిమొల్ల నాగమణి,గాలి నాగేశ్వరరావు, దాసరి మురళి,ఎర్రబల్లి దేవరాజు,నక్కా రామకృష్ణ,గూడూరి అబ్రహం లింకన్, ఏకులసుబ్బారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి,తాతపూడి నాని, గోన జేమ్స్,దమ్ము వెంకటయ్య,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,గోన సదానందం,షేక్ షఫీ,సోషల్ మీడియా అత్యాల ఇసాక్, గోడి నారాయణ రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,తమ్మినేని ఉమాశంకర్ రెడ్డి,బలసాని యోహెూశివా,షేక్ ఖాదర్ జిలాని, చెంచులు,పలుకూరి భాస్కర్,మేషక్,ఇండ్ల శ్రీకాంత్, కంటూ కేశవ,షేక్ గాంధీ,షేక్ షకీలా, సుస్మిత తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు కృషి చేద్దాం

కర్నూలు, ఏప్రిల్ 05 :-

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు.శనివారం నగరంలోని 5 రోడ్డు జంక్షన్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వేదిక వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే, కోడుమూరు ఎమ్మెల్యే లు కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతిని పురస్కరించుకుని మనమందరం ఈరోజు నివాళులర్పించామన్నారు... బాబు జగ్జీవన్ రామ్ గారు ఒక మహా నాయకుడు అని, స్వాతంత్ర సమరయోధుడు అని అన్నారు... ఆయన బీహార్ రాష్ట్రంలో అతి సాధారణ కుటుంబంలో జన్మించారని, పేదరికంలో కూడా ఉన్నత విద్యని అభ్యసించారన్నారు. నేటి విద్యార్థులు అందరూ కూడా బాబు జగ్జీవన్ రామ్ గారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. పేదరికం అనేది మనిషి వృద్ధిలోకి రావడానికి అడ్డంకి కాదు అని ఆయన మనందరికీ కూడా నిరూపించారన్నారు... వారు పేదరికానీ అధిగమించి బనారస్ హిందూ విశ్వవిద్యాలయం (%దీఎఖ%)లో నుండి పట్టభద్రులు అయ్యారన్నారు.. అలాగే విద్యార్థి దశలోనే ఆయన సంఘంలో సమాజంలో ఉన్న అసమానతలు గ్రహించి, వాటికి ఎదురుగా ఆయన పోరాడటం అనేది స్ఫూర్తిదాయకం అన్నారు....మన కళ్ళ ముందర ఒక అన్యాయం జరుగుతుందంటే మౌనంగా ఉండకూడదు అనేది ఆయనకి ఎవరూ చెప్పలేదనీ, స్వతహాగా ఆయనకు వచ్చిన లక్షణమని, ఆ లక్షణం వల్లే ఆయన ఒక మహా నాయకుడుగా ఎదగలిగారన్నారు... విద్యార్థి దశలోనే రెండు కుండల సిస్టంను వ్యతిరేకించి అందరూ ఒకటే సమాజంలో అసమానతలు అనేది ఉండకూడదని ఆయన గట్టిగా నమ్మారన్నారు..జీవితాంతం కూడా ఆయన సిద్ధాంతాల్ని అందరికీ అర్థమయ్యే విధంగా ఆయన జీవితాన్ని నడిపారన్నారు.. అందుకే ఆయన జీవితమే ఒక సందేశమని, మై లైఫ్ ఈజ్ మై మెసేజ్ అని మహాత్మా గాంధీ అన్నట్టు ఆయన వేరేగా ఏమి సందేశం ఇవ్వక్కర్లేదు, ఆయన జీవితమే ఒక సందేశంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడిస్తే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు... అసమానతలు అనేవి ఏవీ కూడా రానున్న కాలంలో ఉండకుండా ఒక మంచి సమాజాన్ని మనసాధించుకోగలుగుతామన్నారు...ఆయన అతి చిన్న వయసులోనే పార్లమెంటేరియన్ అయ్యారన్నారు.. తర్వాత సుదీర్ఘకాలం మినిస్ట్రీగా చేశారన్నారు.. ఉప ప్రధానిగా చేశారన్నారు.. దేశ రాజకీయాల్లో ఆయనకి ఒక చెదరని ముద్ర వేసుకున్నారన్నారు... అలాగే స్వాతంత్ర



సమరయోధులుగా కూడా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు...రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన జీవిత చరిత్ర అందరికి తెలియాలి ముఖ్యంగా విద్యార్థులకు తెలియాలన్న ఉద్దేశంతో మెమో ఇచ్చారన్నారు.. అందులో స్కూల్స్, హాస్టల్స్లో విద్యార్థులందరూ కూడా ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవాలనేది ఒక సూచనగా మనకందరికీ ఇవ్వడం జరిగిందన్నారు.. కాబట్టి ఈ సంవత్సరం బీ క్యాంప్ లో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో కూడా ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి అలాగే మిగిలిన హాస్టల్, స్కూల్స్ లో కూడా ఆయన జీవిత చరిత్రని ఒక పాఠంగా చెప్పాలి దాన్నుంచి స్ఫూర్తి పొంది రానున్న జనరేషన్స్ ఆయన అడుగుజాడల్లో నడిచి ఇంకా దేశం మరింత ముందుకు వెళ్లాలి అనేది ఒక సంకల్పంగా స్టేట్ గవర్నమెంట్ కూడా అన్ని స్కూల్స్ కాలేజెస్లో ఆయన జీవిత చరిత్ర అని అలాగే ఆయన జయంతిని కూడా నిర్వహించుకోవాలని సూచించడం జరిగిందన్నారు..పాణ్యం ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీ.బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, గొప్ప రాజకీయ వ్యక్తి అణగారిన వర్గాల వారికి స్ఫూర్తి దాత నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ మంచి విద్యావంతుడై దేశానికి ఎంతో సేవ చేశాడన్నారు. అంతేకాకుండా ఆయన ఒక వర్గానికి ఒక కులానికి కాకుండా దేశ సంపదకి తోడ్పడిన వారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బీహార్ రాష్ట్రంలో నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ కూడా అస్పృశ్యత నివారణ పై అతడు చేసిన ప్రసంగానికి ముగ్ధుడై ఆయనను మదన్ మోహన్ మాలవ్య గారు బనారస్ యూనివర్సిటీకి తీసుకొని వెళ్లి విద్యను అభ్యసించేలా చేయడం జరిగిందన్నారు.. విద్య ఉండడం వల్లనే ఆయన ఉన్నత స్థాయికి ఎదిగి మనకు స్ఫూర్తిదాయకంగా ఉండగలిగాడన్నారు.. అటువంటి మహానుభావుని అడుగుజాడల్లో మనం నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన మన దేశ ఉప ప్రధానిగా నే కాకుండా ఎన్నో శాఖలలో కేంద్ర మంత్రి గా కూడా బాధ్యతలు నిర్వహించాలన్నారు.. అంతే కాకుండా 40 సంవత్సరాలు ఓటమి ఎరగని నాయకుడిగా ఉన్నారన్నారు.. ఒకప్పుడు ఆహార సంక్షోభం వచ్చిన సమయంలో ఆయనకు అదనపు శాఖను అప్పగించిన కూడా దానిని కూడా తీసుకొని సమర్థవంతంగా నిర్వర్తించాడన్నారు. కార్మికుల కొరకు ఎన్నో చట్టాలను తీసుకొని వచ్చిన మహనీయుడు అన్నారు.. ఇండో పాక్ యుద్ధం ఏర్పడినప్పుడు రక్షణ శాఖ మంత్రిగా ఉండి ఎంతో దక్షణగా వ్యవహరించాడన్నారు. వారి కుమార్తె మీరా కుమారి కూడ లోకసభ స్పీకర్ గా ఉండి ఎంతో ప్రతిభ గా నడిపించిన ఘనత కూడా ఆ కుటుంబానికే దక్కుతుందన్నారు... మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికీ అన్ని ఫలాలు అందాలనే ఉద్దేశంతోనే ఎన్నో కార్యక్రమాలు చేస్తుందన్నారు. రాబోయే కాలంలో కూడా అటువంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ శ్రీ.బాబు జగ్జీవన్ రామ్ గారు 1908 వ సంవత్సరము ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని చాంద్వాలో ఒక నిరుపేద కుటుంబంలో వసంతీదేవి, శోభి రామ్ దంపతులకు జన్మించాడని అన్నారు, దళితులను అంటరాని వారిగా చూస్తున్నారని అలా కాకుండా అందరితో సమానంగా చూడాలని పోరాడిన దళిత ముద్దుబిడ్డ అన్నారు.1937 వ సంవత్సరంలో చిన్న వయసులోనే బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని అన్నారు.1946 లో కార్మిక శాఖ మంత్రి గా కూడా పనిచేశారన్నారు.. దళిత సంఘాలలో దళితుల కొరకు పోరాడిన డా.బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ఇలాంటి వారిలో శ్రీ.బాబు జగ్జీవన్ రామ్ కూడ ఒకరు అని అన్నారు. వీరు పార్లమెంటు సభ్యులుగా దాదాపు 50 సంవత్సరాలు కొనసాగారన్నారు. ఇందులో 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ఉన్నారు, దేశ ఉప ప్రధానిగా కూడా ఉన్నారని శాసనసభ్యులు ఆయనను కొనియాడారన్నారు..

# సమానత్వం కోసం కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రావు

**లెనిన్ నగర్ కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావ్ 118 జయంతి వేడుకలు**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 05**



: భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు 118 వ వేడుకల్లో పిడుగురాళ్ల లెనిన్ నగర్ లో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎ జి పి రూత్ బనియన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రావు భారత దేశంలో కేంద్రంలో అన్ని పదవులను నిర్వహించి ఆ పదవులకే వన్నెతెచ్చిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు అని అని కొనియాడారు. భారత దేశంలో ఆహార కొరత ఏర్పడినప్పుడు ఆయన్ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా చేపట్టి ఆహారాన్ని భారత్లో నిల్వ ఉంచే విధంగా ఇతర దేశాలకి ఎగుమతి చేసినటువంటి గొప్ప మేధావి అని జగజ్జీవన్ రావు అని అన్నారు. జయంతి నుండి అంబేద్కర్ జయంతి వరకు గ్రామాలలో కార్డ్ సంస్థ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య సదస్సులు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం కార్డ్స్ పల్నాడు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగజ్జీవన్ రావు జయంతికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, భారతదేశంలో 40 ఏళ్లు పాటు మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఆయన స్వాతంత్రం రాకముందే 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం ఆలిండియా డే ప్లస్ సంస్థను స్థాపించి దేశంలో అంటరాని వారి సమానత్వం కోసం కృషి చేశారు అని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరు కూడా చట్టసభల్లో మాట్లాడేటువంటి అవకాశాన్ని తీసుకువచ్చారు అని అన్నారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు ఈ వర్గాలకు రెండు కళ్ళు లాంటివారు అని, రాజకీయ మేధావి అని తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో బాబు జగ్జీవన్ రావుకి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం లత, రెంటచింతల ఏ సి ఓ వి రవి, పిడుగురాళ్ల ఏ సి ఓ వేల్పుల సంతోష్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు రామ ఇశ్రాయేలు, దళిత సేవాదళ్ అధ్యక్షులు మాచవరం మండలం గడ్డం సామేలు, తాళ్లూరు చందు, రాయపాటి ఇస్రాయలు, దయామని, వై. సునీత, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో బాబు జగజ్జీవన్ రావ్ కు ఘన నివాళులు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 05 :**



పిడుగురాళ్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ సెంటర్లో ఏర్పాటుచేసిన బాబు జగజీవన్ రావు విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగజీవన్ రావ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగజీవన్ రావ్ సమాజానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్, ఎం ఇ ఎఫ్, మహిళా విభాగం మరియు పిడుగురాళ్ల టౌన్ ఎస్ఐ రూరల్ ఎస్ఐ మోహన్ రావు, శివ నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎమ్మెస్పీ కార్యదర్శి మాతంగి సత్యానందం, గురజాల నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మీసాల బాబు మాదిగ, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ సుశీల, పట్టణ మహిళా అధ్యక్షురాలు వడ్లమూడి కోటేశ్వరి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వర్ల ఆగస్టీన్, మంద మోహన్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు రామా ఇజ్రాయిల్, మాచవరం సాగర్, గడ్డం సామ్యూల్, మీసాల ఏసుదానం, కార్డు సంస్థ డైరెక్టర్ టి. అమర్నాథ్, లాయర్ రూత్ బన్, ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు వేల్పుల విజయ్ కుమార్, సంద్రపాటి ఓబులు, కారసాల విజయ్ బాబు, అన్నారావు, సాగర్, శ్యామ్, ప్రభాకర్, వీఆర్వో వెంకట ప్రసాద్, ముక్కంటి, వికలాంగుల టౌన్ అధ్యక్షులు జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కనిగిరి నియోజకవర్గ అశేష ప్రజానీకానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాములవారు వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో జన్మించారు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగిందని, సీతా సమేతంగా అయోధ్యలో శ్రీరాముల వారి పట్టాభిషేకం జరిగింది. బ్రహ్మదేవుడు వాల్మీకి మహర్షికి ఇచ్చిన వరం రామ ఆయనం రామాయణం అంటే రాముని ప్రయాణం. రాముని మార్గమంతా ప్రయాణమంతా ధర్మమయం, చేసినదంతా ధర్మహితం, ప్రజాహితం, జాతి హితం, ధర్మనిష్టని కార్యదీక్షని తను తన జీవితమంతా ఆచరించి చూపిన ధర్మమూర్తి వేదమూర్తి అందుకే రామరాజ్యం అన్నారని దారపనేని పేర్కొన్నారు. చైత్ర శుద్ధ నవమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ కళ్యాణం ఉత్సవం వైభవోపేతంగా జరుపుతారని, భద్రాచలం అయోధ్యను తలపించే విధంగా ఉంటుందని దారపనేని పేర్కొన్నారు.

## ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తగ్గించాలి

**వైసిపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగ్గించాలని వైఎస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ తెలియజేశారు. శనివారం రోజున ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలపై ఎటువంటి చార్జీలు పెంచబోమని ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వదిలేసి ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పెంచడం బాధాకరమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చెప్పింది ఒకటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేస్తున్నది మరొకటని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు విద్యుత్ చార్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచబోమనీ చెప్పి సాదారణ విద్యుత్ చార్జీల కంటే సర్ చార్జీలు పెంచి ప్రజల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడం సరికాదని కర్నూల్ జిల్లా వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల పెంపును తగ్గించి రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తగ్గించాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## సీతారాముల కళ్యాణం చూతమురారండి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన తుగ్గలిలో వెలసిన శ్రీ సీతారాముల యొక్క కళ్యాణ రథోత్సవం వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు ఎం.ప్రతాపరెడ్డి స్వగృహం నుండి కలశ స్థాపన కార్యక్రమంతో సీతారాముల కళ్యాణం కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలియజేశారు. అనంతరం ఉదయం 11 గంటలకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ఇంటి నుండి సీతారాములకు తలంబ్రాల బియ్యం తీసుకొని వచ్చి తుగ్గలి నాగేంద్ర దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. అనంతరం సాయంత్రం మూడు గంటలకు వీఆర్వో కిష్టారెడ్డి నివాసం నందు కుంభోత్సవం కార్యక్రమం అనంతరం సాయంకాలం 5 గంటలకు గ్రామ సర్పంచ్ రవి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రథోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.నూతన రథోత్సవ వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, సతీమణి పద్మావతి,పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శాంబాబు,కర్నూలు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజు,జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తదితర శాసనసభ్యులు మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా వచ్చిన భక్తుల కొరకు శాలివాహన సంఘం వారిచే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.9వ తేదీ సీతారాముల దేవాలయం నందు ఆకులు సూగయ్య కుటుంబ సభ్యులచే శ్రీ సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.శ్రీరామనవమి, నూతన రథోత్సవ వేడుకలకు భక్తాదులందరూ పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులగుదరని గ్రామ పెద్దలు తెలియజేశారు.శ్రీరామ నవమి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్,తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తిలు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యతోనే ఏదైనా సాధ్యం

**వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి**

**కౌతాళం ఉదయం న్యూస్**



:ఏదైనా సాధించాలంటే విద్యతోనే సాధ్యమని వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపీపీ కన్నడ స్కూల్లో ఉపాధ్యాయులు సరస్వతి పూజను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలబాలికలకు మెరిట్ అయిన విద్యార్థులకు వారి చేతులమీదుగా నూతన దుస్తులను బహుమతులుగా అందించారు. అలాగే కార్మికులకు మరియు వారి తరపున నూతన వస్త్రములను అందించారు. వారు మాట్లాడుతూ చదువుల మీద శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులు పై గౌరవించాలని తల్లితండ్రులను ఆదరించాలని నీటి బాలలే రేపటి పౌరులని నేటి విద్యా రేపటి భవిష్యత్తుకు పునాది అని బాలబాలికలకు సూచించారు.



# రోజూ 20 నిమిషాలు...







కొంతమంది.. వ్యాయామం ఏదైతేనేం అన్నీ ఒకటే అనే భావనలో ఉంటారు. అయితే, ఎక్సర్‌సైజ్‌లలో.. రకాలుంటాయి. ఏరోబిక్ లేదా కార్డియో, స్ట్రెంత్ లేదా రెసిస్టెన్స్ ట్రెయినింగ్ (బరువులు ఎత్తటం), ఫ్లెక్సిబిలిటీ ట్రెయినింగ్ (యోగా). వాకింగ్, జాగింగ్, సైకిల్ తొక్కటం, ఈత, టెన్నిస్ ఆడటం వంటి కార్డియో వ్యాయామాలు గుండె, ఊపిరితిత్తులను బలోపేతం చేస్తాయి. కార్డియో వ్యాయామాలు.. హృదయ స్పందన రేటును, శ్వాస రేటును మెరుగుపరుస్తాయి. ఇవి గుండె, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ కేవలం 20 నిమిషాల కార్డియో వ్యాయామాలు చేస్తే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ కార్డియో వ్యాయామా లు చేస్తే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో ఈ స్టోరీలో చూద్దాం. రోజూ కార్డియోవాస్కులర్ వ్యాయామాలు గుండెను బలోపేతం చేస్తాయి, గుండెకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రోజూ కనీసం 20 నిమిషాల పాటు కార్డియోవాస్కులర్ వ్యాయామాలు చేస్తే.. గుండె సమస్యల ముప్పు తగ్గుతుంది, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. ప్రతిరోజూ 20 నిమిషాల వాకింగ్, జాగింగ్, సైకిల్ తొక్కటం, ఈత, టెన్నిస్ ఆడటం వంటి కార్డియో వ్యాయామాలు చేస్తే.. కేలరీలు బర్న్ అవుతాయి. ఇది బరువు తగ్గడానికి, బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. కార్డియో వ్యాయామాలు అధిక బరువు, ఊబకాయం ముప్పును తగ్గిస్తాయి.

జాగింగ్, సైక్లింగ్ వంటి కార్డియో వ్యాయామాలు ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తాయి. ఆక్సిజన్ ప్రవాహాన్ని పెంచుతాయి, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతాయి. శ్వాసకోశ ఆరోగ్యానికి తోడ్పడతాయి. రోజూ కార్డియో వ్యాయామాలు చేసేవారికి.. శ్వాసకోశ అనారోగ్యాల ముప్పు తగ్గుతుంది.

మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.. కార్డియోవాస్కులర్ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇవి న్యాచురల్ మూడ్ బూస్టర్‌లు. రెగ్యులర్ వర్కవుట్‌లు ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రెగ్యులర్ కార్డియో ఎక్సర్‌సైజ్ నిద్రను ప్రోత్సహిస్తాయి, స్లీప్ క్వాలిటీని మెరుగుపరుస్తాయి. ఇది శక్తి స్థాయిలను పెంచుతుంది, అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది.

రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది.. మోడరేట్-ఇంటెన్సిటీ కార్డియో వర్కౌట్‌లు రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు, అనారోగ్యాల ఫ్రీక్వెన్సీని తగ్గించడానికి, రోగనిరోధక వ్యవస్థ పనితీరును పెంచడానికి సహాయపడతాయి.

శక్తి స్థాయిలను పెంచుతుంది.. రోజూ కనీసం 20 నిమిషాల పాటు.. కార్డియో వ్యాయామాలు చేసేవారి శక్తి స్థాయిలు మెరుగుపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి అలసట, నిస్సత్తువను దూరం చేస్తాయని అంటున్నారు. మీ రోజూవారీ పనులు సమర్థవంతంగా పూర్తి చేయాడానికి కార్డియో వ్యాయామాలు సహాయపడతాయి. ఉత్పాదకతను పెంచుతాయి.

దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు తగ్గిస్తుంది.. రోజూ కార్డియో వ్యాయామాలు చేస్తే.. టైప్ 2 డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లు, మెటబాలిక్ సింద్రోమ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

అభిజ్ఞా పనితీరును పెంచింది.. కార్డియోవాస్కులర్ వ్యాయామాలు.. మెదడుకు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. జ్ఞాపకశక్తిని, దృష్టిని , మొత్తం అభిజ్ఞా పనితీరును పెంచుతాయి. ఇది అల్జీమర్స్ వంటి న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి.



# ఎముకలు బలంగా..!

చిన్నారులలో శరీరం, ఎముకల ఎదుగుదల చురుకుగా, వేగంగా సాగుతుంది. ఈ వయస్సులో ఎముకల సాంద్రత వేగంగా అభివృద్ధి చెందుతుంది. 18 నుంచి 25 సంవత్సరాల వయస్సులో ఎముకల ఎదుగుదల ఆగుతుంది. దీన్నే.. పీక్ బోన్ మాస్ స్టేజ్ అని పిలుస్తుంటారు. పిల్లలు 18 ఏళ్లు వచ్చే సమయానికి.. వారి ఎముక ద్రవ్యరాశిలో దాదాపు 90శాతం ఇప్పటికే అభివృద్ధి చెంది ఉంటుంది. చిన్నతనంలో పిల్లల ఎముకల ఆరోగ్యంపై దృష్టి పెట్టకపోతే.. మున్ముందు జీవితాంతం ప్రభావం చూపుతుంది. ఎముక సాంద్రత తగ్గిపోయి.. ఎముకలు క్షీణించటం, తేలికగా విరిగిపోవటం వంటి ముప్పులు పెరుగుతాయి.

చిన్నారుల ఎముకలు దృఢంగా ఉండటానికి, అభివృద్ధి చెందడానికి సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. వారి డైట్‌లో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. చిన్నారుల ఎముకల ఆరోగ్యాన్ని రక్షించడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

పాలు.. పాలు, పాల ఉత్పత్తులలో కాల్షియం, ఫాస్పరస్ సమృద్ధిగా ఉంటాయి. ఎముకలు, దంతాలు, గోళ్ల అభివృద్ధికి ఈ పోషకాలు కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు పాలలో ప్రొటీన్, జింక్, విటమిన్ %ూ, దీ2, దీ%12 వంటి పోషకాలు ఉంటాయి. పిల్లలకు రోజూ పాలు ఇస్తే ఎముకల బలంగా ఉండటమే కాదు.. శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుంది. పాలలో అధిక శాతంలో ఉండే అమైనో ఆమ్లాలు, కొవ్వు పదార్థాలు పిల్లల శారీరక ఎదుగుదలకు తోడ్పడతాయి. అంతేకాకుండా ఎన్నో అనారోగ్య సమస్యలకు పాలు దివ్య ఔషధంలా పనిచేస్తాయి.

పెరుగు.. పెరుగులో కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. పెరుగులో కాల్షియం, భాస్వరం, ప్రోటీన్, లాక్టోస్ పుష్కలంగా ఉంటాయి. కాల్షియం వల్ల ఎముకలు, దంతాలు గట్టిపడతాయి.

పాలకూర.. పాలకూర పోషకాల పవర్ హౌస్. పాలకూరలో పాలకూరలో కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, విటమిన్-ఏ,సి, కె. వంటివి మెండుగా ఉంటాయి. కేవలం ఒక కప్పు బచ్చలికూర తీసుకోవడం వల్ల రోజువారీ కాల్షియం అవసరంలో నాలుగింట ఒక వంతు తీసుకున్నట్లే. పాలకూరలోని కాల్షియం ఎముకల అభివృద్ధికి, బలంగా ఉండటానికి తోడ్పడతుంది. కొల్లార్డ్ గ్రీన్స్.. కొల్లార్డ్ గ్రీన్స్, బ్రోకలీ, కాలే వంటి వంటి కూరగాయల్లో ఎముకలను దృఢంగా మార్చే పోషకాలు ఉంటాయి. నట్స్.. డ్రై ఫ్రూట్స్, నట్స్‌లో కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి, దృఢంగా ఉండటానికి తోడ్పడతాయి. మీ పిల్లల డైట్‌లో నట్స్ యాడ్ చేస్తే.. వారి ఎముకలు బలంగా ఉంటాయి.

బీన్స్.. బ్లాక్ బీన్స్, ఎడమామ్, పింటో బీన్స్, కిడ్నీ బీన్స్‌లో మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణానికి, అభివృద్ధికి తోడ్పడతాయి.



# ఆయుర్వేదం ప్రకారం.. పండ్లు ఇలా తింటే

పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మనకు తెలుసు. అందుకే, రోజూ మన డైట్‌లో పండ్లు కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తుంటారు. పండ్లలో మన శరీరానికి కావలసిన విటమిన్లు, పోషకాలు, పీచు, ఫోలిక్ యాసిడ్, సూక్ష్మపోషకాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేదం ప్రకారం పండ్లు తినడానికీ.. నిర్దిష్టమైన నియమాలు ఉన్నాయి. ఇవి పాటిస్తే.. వాటిలోని పోషకాలు అధిక స్థాయిలో పొందవచ్చని, సంపూర్ణ ప్రయోజనాలు అందిస్తాయని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

సీజనల్ పండ్లు, బాగా పండిన పండ్లు తినండి.. ఆయుర్వేదం ప్రకారం, సీజనల్ ఫ్రూట్స్ తినడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు, బాగా పండిన పండ్లు తింటే సులభంగా జీర్ణం అవుతాయి, వాటిలోని పోషకాలూ.. శరీరానికి సమృద్ధిగా అందుతాయి. సీజనల్ ఫ్రూట్స్ తింటే.. ప్రకృతి జ్ఞానంతో సమలేఖనం అవుతుంది, సంవత్సరంలో నిర్దిష్ట సమయానికి మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది.

మీ దోషాలను దృష్టిలో ఉంచుకోండి.. ఆయుర్వేదం ప్రకారం వాత, పిత్త, కఫ దోషాలు ఉంటాయి. మీ శరీర లక్షణం ఆధారంగా.. మీ ఆహారాన్ని ఎంచుకోవాలని ఆయుర్వేదం సూచిస్తుంది. మీకు వాత దోషం ఉంటే.. అరటిపండ్లు, అవకాడో వంటి పండిన, తీపి పండ్లు తీసుకోండి. పిత్త దోషం ఉంటే శరీరానికి చలువ చేసే.. బెర్రీలు, చెర్రీలు, పుచ్చకాయ వంటి పండ్లు తీసుకోండి. కఫ దోషం ఉంటే.. యాపిల్స్, దానిమ్మ వంటి.. ఆస్ట్రింజెంట్, ఘాటైన రుచులు కలిగిన పండ్లను తీసుకోవాలి.

వేరే ఆహారాలతో కలిపి తినొద్దు.. ఆయుర్వేదం ప్రకారం పండ్లను వేరే ఆహార పదార్థాలతో కలిసి తినొద్దు. పాలు, తృణధాన్యాలతో పండ్లు కలపొద్దని నిపుణులు చెబుతున్నారు. దీని కారణంగా జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. జీర్ణక్రియ సక్రమంగా లేకపోతే.. శరీరంలో టాక్సిన్స్ ఏర్పడతాయి.

భోజనం తర్వాత వద్దు.. కొందరికి భోజనం చేయగానే పండ్లను తినే అలవాటు ఉంటుంది. అదీ మంచిది కాదు. జీర్ణప్రక్రియ పూర్తవడానికి ఎక్కువ ఆమ్లాలు అవసరమవుతాయి. దీనివల్లా పోషకాలు శరీరానికి అందవు. కాబట్టి, భోజనమయ్యాక కనీసం గంట తర్వాత కానీ పండు జోలికి వెళ్లొద్దు. నిద్రపోయే ముందు కూడా పండ్లు తినొద్దని నిపుణులు చెబుతున్నారు.

పరిమాణంపై దృష్టి పెట్టండి.. పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని కొంతమంది ఎక్కువగా తింటూ ఉంటారు. పండ్లలో పోషకాలు ఎక్కువగా ఉన్నప్పటికీ.. అతిగా తింటే దోష సమతు ల్యత దెబ్బతింటుంది. ఎంత మంచివైనా అతి ఎప్పుడూ చేటే. గ్లూకోజ్, కెలోరీలు రక్తంలో నిండిపోయి అధిక బరువుకు దారితీయొచ్చు. కొన్నిసార్లు గ్యాస్, అజీర్తికీ కారణమవుతాయి.



# చిటికెడు ఉప్పు వేసుకుని తాగితే..

జలుబు చేసినప్పుడు, గోంతు నొప్పిగా ఉన్నప్పుడు.. ఉపశమనం పొందడానికి గోరువెచ్చని నీళ్లలో చిటికెడు ఉప్పు వేసుకుని తాగుతుంటాం. అంతేకాదు, డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు, శరీరంలో ఎలక్ట్రోలైట్ స్థాయిలను మెయింటేన్ చేయడానికి కొంతమంది ఉప్పువేసిన నీళ్లు తాగుతుంటారు. అయితే, గోరువెచ్చని నీళ్లలో కొంచెం ఉప్పు వేసుకుని తాగితే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నీళ్లు తాగితే.. హైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్, జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఉప్పునీళ్లు తాగితే.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గోరువెచ్చని నీళ్లలో చిటికెడు ఉప్పువేసుకుని తాగితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.?

హైడ్రేట్‌గా ఉంచుతుంది.. మన శరీరం హైడ్రేట్‌గా ఉండటానికి సరిపడా నీళ్లు తాగడం చాలా అవసరం. ఉప్పు వేసిన నీళ్లు తాగితే.. శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ కూడా మెయింటేన్ అవుతుంది. మన శరీర పనితీరు సక్రమంగా జరగడానికి.. సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్‌ల సమతుల్యత చాలా అవసరం. చిటికెడు ఉప్పు వేసిన నీళ్లు తాగితే.. కండరాలు, నరాలు, శరీర వ్యవస్థలు మెరుగ్గా పనిచేస్తాయి.

జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.. ఉప్పు వేసిన నీళ్లు మితంగా తీసుకుంటే.. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. జర్నల్ ఆఫ్ ఆల్టర్నేటివ్ అండ్ కాంప్లిమెంటరీ మెడిసిన్‌లో 2010లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం.. ఉప్పు నీరు ప్రేగు కదలికలకు సహాయపడుతుందని తేలింది. ఇది జీర్ణ ద్రవాల స్రావాన్ని పెంచుతుంది, కడుపులో ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడానికి తోడ్పడుతుంది, పోషకాల శోషణను పెంచుతుంది. కడుపు స్థాయిని నియంత్రించడానికి తోడ్పడుతుంది.

చిటికెడు ఉప్పు వేసిన నీరు తాగితే.. శరీరం డిటాక్స్ వేస్తుంది. ఇది చెమట ద్వారా శరీరం నుంచి వ్యర్థాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. ఉప్పునీరు శరీరం నుంచి వ్యర్థాలను తొలగించి.. కిడ్నీలు, లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది.

శ్వాసకోశ పనితీరు మెరుగుపరుస్తుంది.. జలుబు చేసినప్పుడు ఉప్పునీరు పుక్కిలిస్తూ ఉంటాం. ఇన్ వివో అధ్యయనం ప్రకారం, ఉప్పు నీరు ఇమ్యునోగ్లోబులిన్, హిస్టామిన్, ప్రోఇన్‌ఫ్లమేటరీ సైటోకిన్‌ల ప్రతిస్పందనలను అడ్డుకుంటుంది. ఇవి అలెర్జీలకు కారణం అవుతాయి. ఉప్పు నీరు శ్లేష్మాన్ని విచ్ఛిన్నం చేస్తుంది, వాపను తగ్గిస్తుంది. ఊపిరితిత్తులు, శ్వాసకోశ పనితీరును మెరుగుపరుస్తుంది.

చర్మానికి మంచిది.. ఉప్పు నీరు మీ చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఉప్పు నీళ్లు.. శరీర %జూు% స్థాయిలు సమతుల్యం చేస్తుంది, శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది, శరీరం నుంచి వ్యర్థాలను తొలగిస్తుంది. ఇవి చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# ఈ ఆసనాలు వేస్తే మంచిది..!






లివర్ మన శరీరంలో ఎంతో ముఖ్యమైన భాగం. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ముఖ్యంగా శరీరంలో ఏర్పడే ఇన్ఫెక్షన్లు, కొవ్వులు, రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా లివర్ నియంత్రిస్తుంది. లివర్ మన శరీరంలో 500 పైగా పనులను నిర్వర్తిస్తుంది. అయితే, ఈ రోజుల్లో చాలా మంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారు. మనదేశంలో 9% నుంచి 32% మంది దీంతో బాధపడుతున్నారని అంచనా. క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ ప్రకారం, లివర్ కణాల్లో ఎంతో కొంత కొవ్వు ఉండటం మామూలే, కొంతవరకు ఉంటే ఇబ్బందేమీ ఉండదు గానీ మితిమీరితే లివర్‌కు ప్రమాదం. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న వ్యక్తి పరిస్థితి.. క్రమక్రమంగా దిగజారుతుంది. ఈ సమయంలో లివర్ వాపు, ఫైబ్రోసిస్, సిర్రోసిస్ వంటి సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. ఫ్యాటీ లివర్‌ను మితిమీరకుండా దీన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి కొన్ని యోగాసనాలు సహాయపడతాయి.

త్రికోణాసనం.. త్రికోణాసనం వేయడానికి.. ముందుగా రెండు కాళ్లు దూరంగా ఉంచాలి. రెండు కాళ్ల మధ్య 3 అడుగుల దూరం ఉండాలి. రెండు చేతులను సమాంతరంగా లేపాలి. కుడి చేతిని కుడి పాదంపై ఉంచి, ఎడమచేతిని గాల్లో పైకి లేపాలి. తలను గాల్లో ఎడమ చేతి వైపునకు తిప్పాలి. అలా 10-30 సెకన్ల పాటు ఉండాలి. తర్వాత సాధారణ స్థితికి వచ్చి, ఇదే తీరుగా ఎడమవైపునకు కూడా చేయాలి.

సలాంభ భుజంగాసనం.. సలాంభ భుజంగాసనం వేయడానికి ముందుగా.. బోర్లా పడుకోవాలి. మీ కాలి వేళ్లను నేలకు ఆనించి ఉంచండి. మీ అరచేతులను, ముంజేతులను నేలకు ఆనించండి. ప్రశాంతంగా గాలి పీలుస్తూ.. బుజాలు పైకి లేపండి. మీ వీపును కొద్దిగా వంచండి. మీ నాభి, కటి ప్రాంతాలను నేలపై ఉంచండి. కొద్దిసేపు అలాగే ఉండి శ్వాసను వదులుతూ తిరిగి మామూలు స్థితికి రావాలి.

భుజంగాసనం.. భుజంగాసనం వేయడానికి.. బోర్లా పడుకొని శరీరం మొత్తాన్ని పూర్తిగా సాగదీయాలి. రెండు పాదాల వేళ్లు, మడమలు తాకేలా చూసుకోవాలి. అరచేతులను ఛాతీ పక్కలకు తీసుకొచ్చి, నేలకు ఆనించాలి. శ్వాసను తీసుకుంటూ నెమ్మదిగా తల, ఛాతీని పైకి లేపాలి. బలాన్ని చేతులపై మోపుతూ.. శ్వాసను తీసుకుంటూ తల, ఛాతీ, కడుపు భాగాన్ని పైకి లేపాలి. కొద్దిసేపు అలాగే ఉండి శ్వాసను వదులుతూ తిరిగి మామూలు స్థితికి రావాలి. ధనురాసనం వేయడానికి ముందుగా.. బోర్లా పడుకోవాలి. అలా పొట్ట మీద పడుకుని రెండు మోకాళ్లనూ వెనక్కు మడిచి ఉంచాలి. రెండు చేతులనూ వెనక్కి తీసుకెళ్లి కుడిచేత్తో కుడికాలి మడాన్ని, ఎడమచేత్తో ఎడమకాలి మడాన్ని పట్టుకోవాలి. తర్వాత పొట్ట మీద బరువు మోపుతూ పైకి లేవాలి. ఇలా ఉండగలిగినంత సేపు ఉండి, మెల్లగా శ్వాస వదులుతూ యథాస్థితికి వచ్చి, తలను, కాళ్లను కింద పెట్టేయాలి. తర్వాత మెల్లగా శ్వాస తీసుకుంటూ మరోసారి చేయాలి. అలా మూడు నుంచి నాలుగుసార్లు ఈ ఆసనం చేయాలి.





# ఇది ఊహించని అదృష్టం

'ఓదెల రైల్వే స్టేషన్' లాక్‌డౌన్ టైమ్‌లో ధైర్యం చేసి తీసిన ఓటీటీ సినిమా. అది ఊహించని విజయాన్ని సాధించింది. సినిమా చేసేటప్పుడుకానీ. స్ట్రీమింగ్ అయి ప్రేక్షకాదరణ పొందుతున్నప్పుడుకానీ.. భవిష్యత్తులో దీనికి ఇంత గ్రాండ్ స్కేల్‌లో సీక్వెల్ వస్తుందని మేం ఎవ్వరం అనుకోలేదు. ఓ విధంగా ఇది మాఅందరికీ ఊహించని అదృష్టం.' అని హెబ్బాపటేల్ అన్నారు. నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో తమన్నా నటించిన చిత్రం 'ఓదెల 2'.

ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా ముఖ్య పాత్రధారులు. దర్శకుడు సంపత్ నంది సూపర్‌విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో డి.మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హెబ్బాపటేల్ విలేకరులతో ముచ్చటించారు.

' 'ఓదెల రైల్వే స్టేషన్'కీ ఈ సినిమాకు అస్సలు సంబంధం లేదు. ఫస్ట్‌పార్ట్ అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఇదేమో సూపర్ నాచురల్ థ్రిల్లర్. 'ఓదెల'కంటే ఇది మచ్ బిగ్గర్. ఆడియన్స్‌కి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే అద్భుతమైన ఎలిమెంట్స్ ఉంటాయి ఇందులో. ఇందులో నా సిస్టర్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు తమన్నా. మా ఇద్దరి కాంబినేషన్ సీన్స్ కూడా ఉంటాయి.

ఫస్ట్‌పార్ట్‌లో నా పాత్ర ఎంత ఇంపాక్ట్ చూపించిందో.. ఈ సెకండ్ పార్ట్‌లో కూడా అంత ఇంపాక్ట్ చూపిస్తుంది. నటిగా నా స్థాయిని, నాపై నాకు నమ్మకాన్ని పెంచిన పాత్ర ఇది. సంపత్‌నంది నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాననే అనుకుంటున్నా. నటిగా తమన్నా నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. అశోక్‌తేజ క్లారిటీ ఉన్న దర్శకుడు. ఆయనతో పనిచేయడం ఓ మంచి ఎక్స్‌పీరియన్స్.' అంటూ చెప్పుకొచ్చారు హెబ్బా పటేల్.



# నాని సినిమాలో కార్తి

ఈ మేలో 'హిట్: ది థర్డ్ కేస్'తో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు నాని. విజయవంతమైన 'హిట్' ఫ్రాంచైజీలో భాగంగా శైలేశ్ కొలను తెరకెక్కించిన చిత్రమిది. వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకాలపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. శ్రీనిధి శెట్టి కథానాయిక. దీంట్లో అడివి శేష్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, ఇప్పుడీ చిత్రంలో మరో అతిథి పాత్ర కోసం తమిళ కథానాయకుడు కార్తిని రంగంలోకి దించినట్లు సమాచారం. ఇటీవలే ఆయన చిత్రీకరణలో పాల్గొన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే 'హిట్ 4'ను కార్తితో కొనసాగించే అవకాశమున్నట్లు నెట్టింట చర్చ మొదలైంది. ఎందుకంటే ఈ ఫ్రాంచైజీలో వచ్చిన గత చిత్రాల్లో తదుపరి భాగం చేయబోయే హీరోని క్లైమాక్స్‌లో అతిథిగానే పరిచయం చేశారు దర్శకుడు. ఈ నేపథ్యంలో కార్తి అతిథి పాత్రలో కనువిందు చేయనున్నారనగానే అది 'హిట్ 4' కోసమేనన్న ప్రచారం ఊపందుకుంది. మరి అదే నిజమవుతుందా? లేదా? తెలియాలంటే మే 1వరకు వేచి చూడాలి. ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే శక్తిమంతమైన పోలీసు పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జె.మేయర్, ఛాయాగ్రహణం: సాను జాన్ వర్గీస్.



# అర్జున్ యుద్ధం ఆ రోజే

కుంతీదేవి కోసం కురుక్షేత్ర యుద్ధం చేసిన అర్జునుడు తానంటున్నారు నందమూరి కల్యాణ్‌రామ్. ఇప్పుడాయన కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. సయీ మంజ్రేకర్ కథానాయిక. విజయశాంతి కీలక పాత్ర పోషించారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా ఈ నెల 18న రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం గురువారం ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. అందులో కల్యాణ్‌రామ్ యాక్షన్ కోణంలో సీరియస్ లుక్‌తో ఆసక్తికరంగా కనిపించారు. తల్లి-కొడుకు అనుబంధాలతో ముడిపడి ఉన్న యాక్షన్ కథతో రూపొందిన చిత్రమిది. కల్యాణ్ రామ్ తల్లిగా వైజయంతి ఐపీఎస్ పాత్రలో విజయశాంతి అలరించనున్నారు.







# ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్ర... జాక్

"టిల్లుని మరిచిపోయేలా ఉంటుందని చెప్పలేను కానీ... జాక్ మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోయే మరో మంచి పాత్ర" అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా... బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'జాక్ – కొంచెం క్రాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'డి.జె.టిల్లు', 'టిల్లు స్క్వేర్' చిత్రాలతో టిల్లుగా ప్రేక్షకులపై తనదైన ముద్ర వేసిన సిద్ధు... ఇందులో ఓ రహస్య ఆపరేషన్ కోసం రంగంలోకి దిగిన జాక్ అనే యువకుడిగా సందడి చేశారు. ట్రైలర్ ఆవిష్కరణ అనంతరం సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "ఇది చాలా పెద్ద కథ. దర్శకుడు చెప్పగానే నచ్చింది. ఆయన ఈసారి జానర్ మార్చి ఈ సినిమా చేశారు. టిల్లు పాత్రలు ఏ మీటర్‌లో ఉంటాయో, జాక్ అంతకుమించి ఉంటుంది. ఆ సినిమాలు పాత్ర ప్రధానంగా సాగితే... ఇందులో పాత్రతోపాటు, కథకీ ప్రాధాన్యం ఉంది. చాలా మలుపులు ఉంటాయి. స్క్రీన్‌ప్లే సినిమాని పరుగులు పెట్టిస్తుంది. కొన్ని ఎపిసోడ్స్ అంతర్జాతీయ స్థాయిలో ఉంటాయి" అన్నారు.

దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ మాట్లాడుతూ "పాత్ర సిద్ధు ఫ్లేవర్‌లో కనిపించినా, లోపల నా స్టైల్ భావోద్వేగాలు, సందేశం ఉంటాయి. సిద్ధులాంటి నటుడితో పనిచేయడం ఏ దర్శకుడికైనా చాలా సులభం. తనని నమ్మితే చాలు... సన్నివేశం అద్భుతంగా వస్తుంది. రచన నుంచే తను ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యాడు. జాక్ పాత్ర, సంభాషణల విషయంలో సిద్ధుకి స్వేచ్ఛ ఇచ్చా. తను చాలా బాగా చేశాడు. ప్రతి ఒక్కరిలోనూ జాక్ ఉంటాడు. ఆ జాక్ ఎవరనేది ఎవరికి వాళ్లు తెలుసుకోవాలనేది ఈ సినిమా. వైష్ణవి కళ్లతోనే నటించారు. ఆమె గొప్ప స్థాయికి వెళతారు. ఇతర నటీనటులు, సాంకేతిక బృందం మంచి సహకారం అందించింది" అన్నారు.వైష్ణవి చైతన్య మాట్లాడుతూ "బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ నుంచి చాలా నేర్చుకున్నా" అన్నారు.



# మళ్లీ 'పంచాయత్' కష్టాలు

ఓటీటీ వేదికగా ఎన్నో భిన్నమైన వెబ్‌సిరీస్‌లు వచ్చినా.. అందులో మనసుకు హత్తుకునేలా నిలిచిపోయేవి కొన్నే ఉంటాయి. అందులో ఒకటే ఈ 'పంచాయత్' వెబ్‌సిరీస్. ఏమాత్రం అంచనాలు లేకుండా విడుదలై సినీప్రియుల్ని విశేషంగా ఆకట్టుకుందీ సిరీస్. ఇప్పటికే మూడు సీజన్లుగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సిరీస్‌లో 'పంచాయత్ సీజన్ 4' రాబోతుంది. దీనికి దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్నారు. జితేంద్ర కుమార్, నీనా గుప్తా, రఘువీర్ యాదవ్, ఫైజల్ మాలిక్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా "ఇప్పుడు మరోసారి 'పంచాయత్" అనే వ్యాఖ్యతో ఈ సిరీస్ జులై 2న రాబోతున్నట్లు ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించింది. ఇంజినీరింగ్ పూర్తి చేసిన అభిషేక్ త్రిపాఠి అనే వ్యక్తి.. ఉద్యోగావకాశాలు లేక ఓ మారుమూల గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా విధుల్లో చేరతాడు. దీంతో ఆయన జీవితం ఊహించని మలుపు తిరుగుతుంది. ఆ ఉద్యోగంలో ఇమడలేక.. రోజు రోజుకు కష్టాలు పెరుగుతుంటాయి. మరి ఈ క్రమంలో అభిషేక్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయనేది ఈ సిరీస్ కథాంశం.

## బాలీవుడ్‌లో విషాదం.. ప్రముఖ దర్శకుడు కన్నుమూత



బాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ దర్శకుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత మనోజ్ కుమార్ (87) శుక్రవారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 1937లో జన్మించిన హరికృష్ణ గోస్వామి (మనోజ్ కుమార్) 1957లో 'ఫ్యాషన్' చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 'కాంచ్ కీ గుడియా' అనే సినిమాలో నటించి గుర్తింపు సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత దర్శకుడిగా, రైటర్‌గా, నటుడిగా ప్రేక్షకులకు చేరువయ్యారు. ఎక్కువగా దేశభక్తి సినిమాలు తెరకెక్కించడంతో ఆయన పేరు 'భరత్‌కుమార్'గా మారిపోయింది. 40 సంవత్సరాలకు పైగా సినీ పరిశ్రమకు సేవలు అందించారు. బాలీవుడ్‌లో అగ్రహీరోలతో సినిమాలు రూపొందించారు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు బ్లాక్‌బస్టర్‌గా నిలిచాయి. అమితాబ్ బచ్చన్ హీరోగా మనోజ్ తెరకెక్కించిన 'రోటీ కపడా ఔర్ మకాన్' చిత్రం 1974లోనే అతిపెద్ద విజయం సాధించిన సినిమాగా నిలిచింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,